# U-21-A

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 2

## పార్టు - ఎ & బి

తరగతి : 9 ] (గరిష్ఠ. మార్కులు : 40) [ సమయం : 2.45 ని॥లు

---

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా కోరిన విధంగా జవాబులు రాయాలి.
7. అంతర్గత ఎంపిక వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అని గమనించాలి.

---

మార్కులు : 30 ] పార్ట్ - ఎ [ సమయం : 2 గం॥లు

I <u>అవగాహన ప్రతిస్పందన</u> :- (12 మార్కులు)

అ) 1) ఈ కింది వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుస క్రమంలో అమర్చి రాయండి. $4 \times 1 = 4$

అ) ఆరేళ్ళ వయస్సులో నరేంద్రుడు తన విద్యాభ్యాసం మొదలుపెట్టాడు.

ఆ) స్వామీజీ 1888లో కాశీకి ప్రయాణమయ్యారు.

ఇ) స్వామీజీ ఇక శాశ్వతంగా ఆ శరీరాన్ని వదిలేశారు.

ఈ) అయ్యా! తమరు భగవంతుణ్ని చూశారా! అని నరేంద్రుడు శ్రీరామకృష్ణులను అడిగారు.

ఆ) ఈ కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 x 1 = 4

గుడ్లగూబ పెద్ద గుడ్లున్నదైనను
సుంతయైన వెలుగు చూడలేదు
విద్యలున్న నేమి విజ్ఞత లేకున్న
వాస్తవమ్ము నార్ల వారి మాట

ప్రశ్నలు:

2. వెలుగు చూడలేని పక్షి ఏది?
3. మనిషికి ఏది ముఖ్యమని పై పద్యంలో చెప్పారు?
4. "సుంతయైన" అనే పదానికి అర్థం ఏమై ఉంటుంది?
5. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

ఇ) ఈ కింది పేరా చదవండి. చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

ముగ్గురు మిత్రులు సముద్రం దగ్గర ఉన్న ఎత్తైన ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్తుంటే అక్కడొక వ్యక్తి నిలబడి ఉండటం చూశారు. మొదటి మిత్రుడు "బహుశా అతని పెంపుడు జంతువు తప్పిపోతే వెతుకుతున్నాడేమో" అన్నాడు. రెండవ మిత్రుడు "అదేం కాదు. ఎవరో స్నేహితుడు వస్తానని ఉంటాడు. అతనికోసం వచ్చినట్లున్నాడు" అన్నాడు. మూడవ మిత్రుడు "వేసవి కాలం కదా! చల్లగాలి కోసం వచ్చినట్లున్నాడు" అన్నాడు. ముగ్గురూ వెళ్ళి" ఇక్కడికి ఎందుకు వచ్చారు? అని అతనిని అడిగారు. అతను "ఊరికినే రావాలనిపించింది - వచ్చాను. నిలబడాలనిపించింది. నిలబడ్డాను" అన్నాడు. ముగ్గురు మిత్రులూ అవాక్కయ్యారు.

ఎదుటివారి గురించి ఏ ఆధారమూ లేకుండా ఏదేదో ఊహించుకోవడం పొరపాటు అని వారికి అర్థమైంది.

ప్రశ్నలు: $4 \times \frac{1}{2} = 2$

6) ఈ కథలో సందేశం ఏమిటి?
7) ఈ కథకు ఒక పేరు పెట్టండి.
8) "అవాక్కవడం" అంటే ఏమిటి?
9) పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచెయ్యండి.

ఈ) ఈ కింది సమీక్ష చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

| |
|---|
| వాల్మీకి రామాయణం ప్రాతిపదికగా తెలుగులో ఎన్నో రామాయణాలు వచ్చాయి. ఆ పరంపరలోనిదే టంగుటూరి మహాలక్ష్మి రచించిన సుమధుర రామాయణం. పద్నాలుగు వందల తేటగీతులలో తేట తెలుగులో శబ్దశక్తి, అర్థయుక్తితో సరళసుందరంగా ఆవిష్కరించారు. పఠనయోగ్యత, కల్పనాచాతుర్యం ఈ గ్రంథం ప్రత్యేకతలు |
| సుమధుర రామాయణం రచన – టంగుటూరి మహాలక్ష్మి<br>పేజీలు – 248, వెల రూ. 180 సమీక్షకులు డా. విద్వత్ శ్రీనిధి. |

ప్రశ్నలు : $4 \times \frac{1}{2} = 2$

10. సుమధుర రామాయణాన్ని సమీక్షించింది ఎవరు?
11. రచయిత్రి రామాయణాన్ని ఏ ఛందస్సులో రాశారు?
12. ఈ గ్రంథం ప్రత్యేకత ఏమిటి?
13. పై సమీక్ష ఆధారంగా ఒక ప్రశ్న తయారుచెయ్యండి.

## II స్వీయ రచన : (18 మార్కులు)

అ) ఈ కింది లఘు సమాధాన ప్రశ్నలకు జవాబులు రాయండి. $2 \times 2 = 4$

14. లేవండి! మేల్కొనండి! అంటూ జాతిని జాగృతం చేసిన వివేకానంద యువతకు ఇచ్చిన సందేశం ఏమిటి?
15. 'అల్లరి చేయుట పిల్లల వంతు' అన్నాడు ఒక కవి. సావిత్రీబాయి బాల్యం కూడా అల్లరి పనులతోనే గడిచింది. దానికి సంబంధించి ఒక సంఘటనను వివరించండి.

ఆ) ఈ కింది ప్రశ్నలలో ఒకదానికి జవాబు రాయండి. $1 \times 4 = 4$

16. చెప్పడం తేలిక, చెయ్యడం కష్టం. డా॥ రామకృష్ణారావుగారు కౌలుదారీ చట్టాన్ని తయారుచేసి సామ్యవాద వ్యవస్థకు మార్గదర్శకులయ్యారు. దీని గురించి వివరించండి.

(లేదా)

మంచితనంతో మూర్ఖుల మనసుకూడా మార్చవచ్చు అని నిరూపించారు సేఠ్‌జీ. జ్యోతీరావ్ పూలేని చంపడానికి వచ్చిన వాళ్ళు పరివర్తన చెందిన సంఘటన గురించి రాయండి.

ఇ) ఈ కింది సృజనాత్మక వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి. 2 x 5 = 10

17. కింది వివరాల ఆధారంగా "ఏ.పి.జె. అబ్దుల్ కలాం" జీవిత విశేషాలను వర్ణనాత్మకంగా ఒక క్రమపద్ధతిలో రాయండి.

- పూర్తిపేరు : అవుల్ ఫకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలామ్
- జననం : 15 అక్టోబర్
- జన్మస్థలం : రామేశ్వరం, మద్రాస్ ప్రెసిడెన్సీ (గతంలో) రామనాథపురం, తమిళనాడు (ఇప్పుడు)
- భారత రాష్ట్రపతి : 2002 - 2007
- విద్య : మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (1955-1960)
- అవార్డులు : భారతరత్న, పద్మభూషణ్, పద్మ విభూషణ్, హూవర్ మెడల్
- మరణం : 27 జూలై, 2015, షిల్లాంగ్, మేఘాలయ
- రచనలు : వింగ్స్ ఆఫ్ ఫైర్

(లేదా)

మీరే ధర్మరాజు అయితే 'శాంతి' గురించి విద్యార్థులకు ఏం చెబుతారో సందేశాత్మకంగా రాయండి.

18. తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలుపుతూ విదేశీ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

శతక పద్యాల ద్వారా మీరు గ్రహించిన నైతిక విలువలు పెంపొందే సూక్తులు ఐదింటిని రాయండి.

Regd.No. [ ] **U-21-B** Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 2

## పార్టు - బి

తరగతి : 9 (గరిష్ఠ మార్కులు: 10) సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 13 | 14 - 18 | 19 - 38 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

III. భాషాంశాలు : (10 మార్కులు)

ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలు ఎన్నుకొని బ్రాకెట్లలో రాయండి. $20 \times \frac{1}{2} = 10$

19. తోడి మానవులనస్పృశ్యులుగా భావించుట తప్పు
(ఆధునిక వచనాన్ని గుర్తించండి.) [ ]
ఎ) తోటి మానవుల నస్పృశ్యులుగా భావించుట తప్పు కాదు
బి) తోటి మనుషులను అస్పృశ్యులుగా భావించడం తప్పు
సి) తోటి మనుషులను అస్పృశ్యులుగా భావించడం దోసగు
డి) తోడి మనుషులను అస్పృశ్యులుగా భావించుట తప్పు కదా!

20. భాషలోని కళను బ్రాణమును తత్త్వమును నాత్మనుగని పట్టవలయును
(ఆధునిక వచనాన్ని గుర్తించండి.) [ ]
ఎ) భాషలోని కళను ప్రాణాన్ని తత్త్వాన్ని ఆత్మను కనిపెట్టాలి.
బి) భాషలోని కళను బ్రాణమును తత్త్వమును, ఆత్మను గనిపట్టవలయును
సి) భాషయందలి కళ, ప్రాణము, తత్త్వము, ఆత్మ కనిపట్టవలయును.
డి) భాషలోని కళ, ప్రాణము, తత్త్వము, ఆత్మను కనిపెట్టవలయును.

21. నేనెన్నో పుస్తకాలు రాశాను. (కర్మణి వాక్యాన్ని గుర్తించండి) [ ]

ఎ) నేనెన్నో పుస్తకాలు రాయబడ్డాయి.

బి) మాచే ఎన్నో పుస్తకాలు రాశాం

సి) ఎన్నో పుస్తకాలు మాచే రాయబడ్డాయి

డి) ఎన్నో పుస్తకాలు నాచే రాయబడ్డాయి

22. చాలా మంచి కథలు నాన్నచేత చెప్పబడ్డాయి. (కర్తరి వాక్యాన్ని గుర్తించండి) [ ]

ఎ) చాలా మంచి కథలు ఎవరో చెప్పారు.

బి) నాన్న చాలా మంచి కథలు చెప్పబడ్డాయి.

సి) నాన్న చాలా మంచి కథలు చెప్పాడు.

డి) మంచి కథలు ఎవరు చెప్పినా వినాలి.

23. "నాకు కోపం వచ్చినా ఎక్కువసేపు ఉండదు" అని గాంధీ అన్నారు.

(పరోక్ష కథనాన్ని గుర్తించండి) [ ]

ఎ) నాకు కోపం వచ్చినా ఎక్కువసేపు ఉండదు అని గాంధీ అన్నారు.

బి) తనకు కోపం వచ్చినా ఎక్కువసేపు ఉండదని గాంధీ అన్నారు.

సి) తనకు కోపం రాదని గాంధీ అన్నారు.

డి) నాకు కోపం వచ్చినా ఎక్కువసేపుండదని గాంధీ అనలేదు.

24. తాను తన కొడుకు దగ్గర ఉన్నానని పరంధామయ్య అన్నాడు.

(ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి) [ ]

ఎ) "నేను నా కొడుకు దగ్గర ఉన్నాను" అని పరంధామయ్య అన్నాడు.

బి) తాను తన కొడుకు దగ్గర ఎప్పుడూ లేనని పరంధామయ్య అన్నాడు.

సి) "నేను నా కొడుకు దగ్గర ఉంటాను" అని పరంధామయ్య అన్నాడు.

డి) "నేను నా కూతురు దగ్గర ఉన్నాను" అని పరంధామయ్య అన్నాడు.

25. నీవు బాగా పాడుతావు. (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) [ ]

ఎ) నీవు బాగా పాడావు

బి) నీవు బాగా పాడవు.

సి) నీవు బాగా పాడుతున్నావు

డి) నీవు బాగా పాడావా?

26. రమేశ్ నిన్న చదివాడు (వ్యతిరేకార్థక వాక్యం గుర్తించండి) [ ]

ఎ) రమేశ్ రేపు చదవడు.

బి) రమేశ్ నిన్నట్నుంచి చదువుతున్నాడు

సి) రమేశ్ నిన్న చదవలేదు.

డి) రమేశ్ నేడు చదవలేదు.

27. ఆయన నడుస్తూ, పాటలు వింటున్నాడు. (ఇది ఏ రకం వాక్యం) [ ]

ఎ) ప్రశ్నార్థక వాక్యం బి) క్త్వార్థక వాక్యం

సి) చేదర్థక వాక్యం డి) శత్రర్థక వాక్యం

28. రాము ఎక్కడ ఉన్నాడు? (ఇది ఏ రకం వాక్యం) [ ]

ఎ) హేత్వర్థక వాక్యం

బి) చేదర్థక వాక్యం

సి) ఆశ్చర్యార్థక వాక్యం

డి) ప్రశ్నార్థక వాక్యం

29. కింది వాటిలో క్త్వార్థక క్రియ గుర్తించండి. [ ]

ఎ) వేడుకొన్నది బి) పాల్గొన్నది

సి) చూసి డి) వెళ్తూ

30. ఆహా! ఎంత బాగుందో. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) [ ]

ఎ) విధ్యర్థకం బి) ఆశ్చర్యార్థకం

సి) అనుమత్యర్థకం డి) నిషేధార్థకం

31. ఆయన వస్తాడో రాడో! (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) [ ]

ఎ) సంభావనార్థక వాక్యం బి) హేత్వర్థక వాక్యం

సి) సామర్థ్యార్థకం డి) సందేహార్థకం

32. "పరీక్షలు రాయడం." (అనుమత్యర్థకం గుర్తించండి) [ ]

ఎ) పరీక్షలు రాయవచ్చు బి) పరీక్షలు రాయి

సి) పరీక్షలు రాయవద్దు డి) పరీక్షలు రాయగలడు

[ Turn Over

కింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

33. పగటి కలలు :

34. అయోమయం :

35. నిమ్మకు నీరెత్తినట్లు :

కింది పదాలతో వాక్యప్రయోగం చేయండి.

36. విద్యారం :

37. అవని :

38. చుట్టుముట్టడం :